# ఏప్రిల్ ఫూల్

:- రచన -:

అడవి శివసుబ్రహ్మణ్యము

తెల్లవారు ఝామున గదిఊడ్చే మనిషి వచ్చి తలుపు బాదుతుంటే మెలకువవచ్చింది విసుక్కుంటూ వెళ్ళి తలుపుతీసి, మళ్ళీ మంచంమీద పడుకుని వాచీచూసుకున్నాను. గడియారం ఆరుగంటలతోపాటుగా ఒకటో తారీఖుకూడా చూపించింది. ఆదివారం ఒకటో తారీకు నెల ఏప్రిల్:-అంటేఏప్రిల్ ఫస్టన్నమాట.

ప్రతి ఏప్రిల్ ఫస్టుకూ ఎవర్నో ఒకర్ని ఫూలును చేసేనేను-ఆ రోజున ఎవర్ని చెయ్యాలా అని ఆలోచించాను. పక్క మంచంమీద నిద్రపోతున్న పుల్లారావుమీదకు నా దృష్టిమళ్ళింది.

పుల్లారావు రాత్రి చాలా సేపు నిద్రపోలేదు. రెండు బర్కిలీ పెట్టెలు తగలపెట్టాడు. అతడు పన్నెండు గంటలవరకు మెలకువగా వుండటం నాకుతెలుసు. ఆ తరువాత ఎప్పుడు నిద్రపొయ్యాడో! పుల్లారావు అతడి భార్యను పురిటికి పుట్టింటికి హైదరాబాదు పంపించాడు. ఆ గతరోజే అతడి మామగారి దగ్గరనుంచి ఉత్తరం వచ్చింది "ఏక్షణాన్నైనా ప్రసవించేఅవకాశం వుంది. పురుడు రాగానేతెలియపరుస్తాము" అని వాళ్ళమామగారు వ్రాశాడు. ఆఉత్తరం చూసుకొని పుల్లారావు రాస్తాపేటలోనిఅంజనేయులవారి ఆలయానికి వెళ్ళి తన భార్యకు పురుడు సాఫీగావచ్చేలా చూడవలసిందిగా, దేవుడ్ని ప్రార్థించి అడ్వాన్సుగా ఓ కొబ్బరికాయకూడా సమర్పించివచ్చాడు

గతరాత్రి పుల్లారావు నిద్రలేక నోట్లో ఒక సిగరెట్టు చేతిలో ఒక బర్కిలీపాకెట్టు, పుచ్చుకొని ఆలోచిస్తూ కూర్చుంటే- "దిగులుపడకు బ్రదర్-ఆంజనేయులవారికి అడ్వాన్సుగా అర్పించిన కొబ్బరికాయ వూరికేపోదులే" అని పరిహాస ధోరణిలో చెప్పాను. అతని ఆలోచనలకు స్వస్తి చెప్పాలని.

నా మాటలు అసలు వినిపించుకోనేలేదు. తరువాత కొంత సేపటికినేనునిద్రపోయాను. నాకు మెలకువవచ్చి ఉదయాన చూస్తే- నిద్రలో వున్నాడు పుల్లారావు.

అసలు పుల్లారావునే ఏప్రిల్ ఫూలును చెయ్యటానికి ఎన్నుకోవటంలో ఒకవిశేషం లేకపోలేదు. నిజానికి నాకున్న స్నేహితుల్లో-పుల్లారావుకున్నంతనెమ్మదిస్వభావం కలవాడు మరొకరులేడు.

ఒకరోజున పుల్లారావు, ఆంజనేయులు, రామారావు, నేను-కలిసి సాయంకాలం లక్ష్మిరోడ్డు వయిపు బయలుదేరాం. ఏదో మాటల సందర్భంలో పుల్లారావుపేరు చాల గొప్పది, ఆ పేరుమీద ఎన్.ఎ.టి. ప్రొడక్షన్ వారు కొన్నేళ్ళక్రితం ఓ సినిమాకూడ తీశారు" అన్నాను.

నేటి సినిమా ప్రపంచం గురించి ఏదేనా పేపరు పెడితే నూటికి ఎనభై మార్కులు సంపాదించుకొనగల రామారావేతలగోక్కున్నాడు-"ఏ సినిమా-'' అంటూ.

"ఆ మాత్రం తెలియదుటోయ్ పిచ్చి పుల్లయ్య!" అని నా నోటితోనే చెప్పవలసి వచ్చింది. అదివిని నిజంగానే పుల్లారావుకు కోపంకూడా వచ్చింది. దానికి సాయంగా. "నువ్వు అల్లా ఉడుక్కుంటే మళ్ళీ అనా అనిపిస్తుంది. నువ్వుకూడా పరిహాసంగా తీసుకొంటే మరొకసారి అనాలనిపించదు" అన్నాను అతని కోపాగ్నికి అర్ఘ్యం పోస్తూ.

ఆ తరువాత మూడురోజులు నాతో మాట్లాడటం మానేసినా నాలుగో రోజున నవ్వుతూ పలకరించాడు పుల్లారావు.

పుల్లారావు ఎంత నెమ్మది స్వభావం కలవాడో చెప్పటానికి మరొక్క ఉదాహరణ ఇస్తే సరిపోతుందనుకుంటాను.

రామారావు ఆఫీసులో నాకన్న బాగా జూనియర్. అతడు చేరిన కొత్తలో నేను ఆంజనేయులు కలిసి అతడ్ని పరిహాసం చేస్తుండేవాళ్ళం. మాతోపాటుగా రామారావుకూడా స్టోర్సు సెక్షన్‌లోనే పనిచేసేవాడు.

ఒకరోజున రామారావు మా ఆఫీసు కాంటీను దరిదాపుల్లో పది రూపాయల నోటు పారేసుకున్నాడట. నాకూ, అంజనేయులుకు ఆ విషయం చెప్పాడు. "నా పదిరూపాయలనోటు పోయింది. దొరికినవారు దయచేసి అందచెయ్యండి'' అని వ్రాసి నోటీసు బోర్డులో పెట్టమని ఓ ఉచిత సలహా పారేశాడు ఆంజనేయులు. ఓ అర గంటలో ఆంజనేయులు చెప్పినట్లుగా ఆచరించాడు రామారావు.

మధ్యాహ్నం టీకి కాంటీనుకు వెళ్ళినప్పుడు రామారావు పెట్టిన నోటీసుచూడగానే నాకొక ఆలోచన తట్టింది. ఒకచిన్న తెల్లకాగితం తీసుకొని దానిమీద "నాకు కాంటీనుముందర ఉదయం పదిరూపాయల నోటు దొరికింది. పోగొట్టుకొన్న వారు నా దగ్గరకువచ్చి తమదని నిరూపించుకొని, తీసుకొని వెళ్ళవచ్చును-సి. పుల్లారావు, అకౌంట్సు సెక్షన్" అనివ్రాసి నోటీసు బోర్డులోనే మరొకమూల పిన్నుతోగుచ్చి ఎరగనట్లుగా మా సెక్షనుకువెళ్ళి నాసీటులో కూర్చున్నాను.

కొంచెం సేపటిలో మా సెక్షన్‌లోనే పనిచేస్తున్న నటరాజన్-అనే అతనువచ్చి "మిస్టర్ రామారావ్-నోటీసుబోర్డుచూశావా నువ్వు పోగొట్టుకున్న పదిరూపాయలు ఎవరికో దొరికిందట" అని చెప్పాడు. రామరావు వెంటనేవెళ్ళి మరొక అరగంటలో తిరిగివచ్చాడు. ఆ సాయంకాలమే పుల్లారావును అడిగాను. "నీకు పదిరూపాయల నోటు దొరికిందటకదూ!'' అని. అవును అది రామారావు అనే మిస్టోర్సు సెక్షన్ అతడిదట-అతడి కిచ్చేశాను" అన్నాడు.

"నిజంగానా?" అన్నాను ఆశ్చర్యపోయి.

''నాకు తెలుసు-అపని నువ్వు చేసినదే నని. రామారావు తనది స్టోర్సు సెక్షన్ అని చెప్పగానే నువ్వు జ్ఞాపకం వచ్చావు"

అన్నాడు. అప్పుడుకూడా పుల్లారావుకు కోపం రాకపోవటం అతడి సరళ స్వభావాన్ని తెలియచేస్తుంది. ఈ విషయాలన్నీ ఆధారం చేసుకొని పుల్లారావును ఏప్రిల్ ఫూల్‌ను చెయ్యటానికినిర్ణయించుకొన్నాను.

గది తలుపు దగ్గరికివేసి మాలాడ్జీఓనరుకు తెలియకుండా బక్కెట నీళ్ళలో హీటరు పడేసి, వేడినీళ్ళకు ఏర్పాటుచేసుకొని టూత్ బ్రష్ పేస్టు తీసుకొని బాత్ రూం వైపు బయలుదేరాను.

పుల్లారావు, నేను-గతంలో సంవత్సరం పాటు, ప్రస్తుతం నేనుంటున్న రూంలోనే వుంటున్నాం. ఆ తరువాత పుల్లారావుకు మా ఆఫీసుకు సంబంధించిన మరొక ఆఫీసుకు ట్రాన్సఫరు కావటం అతడికి గవర్నమెంటువారి క్వార్టర్సు దొరకటం-వెంటనే వివాహం చేసుకొని సంసార జీవితం ప్రారంభించడం-జరిగాయి. మరొక సంవత్సరం తిరక్కుండా భార్యామణిని పురిటికి పుట్టింటికి పంపించాడు పుల్లారావు.

మా రూముమేటు ఆంజనేయులు, నెల రోజులు శలవు తీసుకొని వాళ్ళవూరు వెళ్లేడు. నేను ఒంటరిగా వుంటున్నాను కాబట్టి, పుల్లారావుకూడా ప్రస్తుతం ఒంటరివాడేకాబట్టి ఆంజనేయులు తిరిగివచ్చేవరకూ మా రూంలో వచ్చివుండమన్నాను.

నేను ముఖ ప్రక్షాళనం చేసుకొని వచ్చేసరికి నీళ్ళు గరమ్‌గరమ్‌గా కాగివున్నాయి. స్నానం ముగించి పుల్లారావునులేపి ఒక మిత్రుడి దగ్గరకు వెడుతున్నాననీ, మరొక గంటలో వస్తానని చెప్పి బయలుదేరాను. తిన్నగా పోస్టాఫీసుకువెళ్ళి పుల్లారావుభార్య మగపిల్లవాడ్ని ప్రసవించినట్లు- తల్లిపిల్ల కులాసాగా వున్నట్లు-వాళ్ళ మామయ్యఇచ్చినట్లుగా టెలిగ్రాంఇచ్చి, రైల్వే స్టేషనుకు వెళ్ళి, రైల్వే కాంటీనులో ఇడ్లీ, కాఫీ ఆరగించి నెమ్మదిగా రూముకు చేరుకొన్నాను.

నన్ను చూడగానే పుల్లారావు బ్రహ్మానందంతో కవుగిలించుకొని "మా ఆవిడకు మగపిల్లవాడు కలిగాడోయ్! అన్నాడు.

అతడ్నిచూచి నేనుకూడా బ్రహ్మానంద పడి "అలాగా-చాలా శుభవార్త! పార్టీ యేర్పాటుచెయ్యి,బ్రహ్మాండంగా"అన్నాను.

"అల్లాగే!'' అని పుల్లారావు అంటే, "నేను ముందు చెప్పలేదూ-ఆంజనేయులు వారికి సమర్పించిన నారికేళం'వృధాపోదని అన్నాను. అతడు ఆనందంతో ఉక్కిరి బిక్కిరై పోయాడు.

ఆరోజే సాయంకాలం పార్టీ చెయ్యటానికి నేను అతడ్నివప్పించి, దూధట్ బిల్డింగ్‌లో వాళ్ళ అన్నగారి ఫామిలీతో వుంటున్న రామారావును స్వార్‌గేట్‌లో వుంటున్న కరుణాకర్‌ను, గైక్వాడ్ బిల్డింగ్‌లో వుంటున్న ప్రసన్నకుమార్‌ను, మాలాడ్జిలోనే మరొక రూంలో వుంటున్న వివేకానందను సాయంకాలం తప్పకుండా పార్టీకి రమ్మని పుల్లారావు తరపున ఆహ్వానించివచ్చాను.

నేను మిత్రులందరికీ ఈ వార్తఅందించి హోటల్‌లో భోజనం ముగించుకొని శివాజి నగర్‌లో మేముంటున్న సహ్యాద్రి లాడ్జికి చేరుకొనేసరికి, రెండు గంటలు దాటింది. పుల్లారావు ఎక్కడికో వెళ్ళేడు రూముకు తాళంవేసి. నాదగ్గరున్న తాళం చెవితో తలుపుతీసి ఎక్కువ తిరుగుడువల్ల అలసివున్న కారణంగా కాసేపు నడుంవాల్చాను.

అయిదున్నర గంటలకు పుల్లారావువచ్చి నన్ను నిద్రలేపాడు. "సాయంకాలంపార్టీకి రమ్మని అందరినీ పిల్చివచ్చావుకదూ?" అని అడిగాడు.

"ఆ-హనుమంతరావుమాత్రం రూంలో లేడు. వాళ్ళ రూంమేటుకు, సాయంకాలం అతడ్ని ఇక్కడికిపంపమని చెప్పివచ్చాను" అన్నాను.

"గుడ్-మంచిపని చేశావు. ఉత్సాహం అంటే అలావుండాలి" అన్నాడు బహుశః తనకు ప్రధమంగా పుత్రుడు కలిగినందుకు గర్వపడుతూ.

నేను నవ్వి వూరుకున్నాను.

నెమ్మదిగాలేచి, సబ్బుతో ముఖం రుద్దుకొని, బట్టలువేసుకొనేసరికి అతిధులందరూ ఒక్కరొక్కరే మారూముకు చేరుకొని, పుల్లారావును అభినందించారు.

అందరంకలిసి నెమ్మదిగా ''సంతోష్ భవన్" కాఫీ హోటల్‌కు దారితీశాం.

పుల్లారావు అందరికీ మసాలాదోసె ఆర్డరిచ్చాడు

"ఇవాళొక గమత్తు జరిగింది"అన్నాడు కరుణాకర్.

"ఏమిటి?" అని అడిగాను నేను,

అందరూ అతడివైపు చూశారు ఆత్రతగా

"మా రూంమేటు వెంకటేశ్వరరావు దగ్గరనుంచి నిన్న ఉత్తరం వచ్చింది. తను ఇవాళ ఉదయం సికిందరాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో దిగుతున్నట్లుగా. అతడ్ని రిసీవ్ చేసుకోడానికి, నేను స్టేషనుకు బయలుదేరుతుంటే మా ఫ్రెండ్ ఒకతను వచ్చాడు. నేను స్టేషనుకు వెడుతున్న సంగతి అతడితోచెప్పాను. "ఇవాళ ఏప్రిల్ ఫస్టుబ్రదర్ మీఫ్రెండ్ నిన్ను ఏపిల్‌ఫూల్‌ను చేస్తున్నాడు జాగ్రత్త!" అని వార్నింగిచ్చాడు. నేను స్టేషనుకి వెళ్ళడం మానేశాను"- కరుణాకర్ అందరి ముఖాలలోకి ఓసారి చిరునవ్వుతో

"అంతేనా?" అన్నాను నేను. ఇదీ ఓ పెద్ద విశేషమేనా-అన్నట్లుగా.

కరుణాకర్ గొంతు సవరించుకొని, "పదకొండు గంటలకు సూట్‌కేస్ చేతో పట్టుకొని, ఆటోలోంచి దిగిన వెంకటేశ్వరరావుచుచూచి నవ్వాలో-ఏడ్వాలో తెలీలేదు నాకు-'' అని ముగించాడు.

ఆ సంఘటనవిని, అందరం నవ్వుకొన్నాం.

అందరం టిఫిన్ తినటం పూర్తయాక తర్వాత పుల్లారావు 'టీ'కి ఆర్డరిచ్చాడు.

30 సం॥ అనుభవముతో

ఫౌంటెన్ కలములు ఎంత ఖరీదువైననుసరే ఎటువంటి రిపేరు అయిననూ గ్యారంటీగా రిపేరుచేసి ఇవ్వగలము.

14 C. T. పాతపాళీలకు ఇరిడియమ్ 'పాయింట్స్' (retipping) వేసి ఇవ్వగలము. కోరిన నగలు, రియల్ గోల్డుతో తయారుచేసి ఇవ్వగలము.

ఈ క్రింది వారిని సంప్రదించండి

PEN CENTRE
Bose Road, Hanuman Chowk,
Tenali (A. P.)

"అయాం వెరీసారీ మిస్టర్ పుల్లారావ్" అన్నాను

"ఏం?" పుల్లారావు అదోలా చూశాడు నావైపు.

"ఏంలేదు-_ఉదయం ఆ టెలిగ్రాం ఇచ్చింది నేనే!" అసలువిషయంచెప్పేశాను

అతడికి కోపం వస్తుందనుకొన్న నేను అతడి చిరునవ్వుచూచి నిర్ఘాంత పోయాను.

"అయాం వెరీసారీ బ్రదర్!" పుల్లారావు గొంతు సవరించుకొన్నాడు. "ఆ విషయం నాకుతెలుసు. ఈ పార్టీ అంతా నీ టెలిగ్రాం ఆధారం చేసుకొని ఏర్పాటు చెయ్యలేదు" అన్నాడు.

సముద్రం అంత ఆశ్చర్యంలో మునిగి పోయాను

మళ్ళీ పుల్లారావే చెప్పాడు.

"ముందర నీ టెలిగ్రాంచూచి నిజమే ననుకొన్నాను. నువ్వు వీళ్ళందర్నీ ఆహ్వానించటానికి వెళ్ళినప్పుడు,మరొక టెలిగ్రాం వచ్చింది అప్పుడే అనుమానంవచ్చిచూస్తే అందులో హైదరాబాద్ నుంచి ఇచ్చినట్లుగా వుంది. అప్పుడే తెలిసింది. మొదటి టెలిగ్రాం నీదనీ! పుల్లారావు జేబులోనుంచి రెండు కవర్లుతీసి నాచేతి కిచ్చాడు.

రెండూ తెరచి చూశాను. రెండింటిలోనూ ఒకటే విషయంవుంది. అయితే ఒకదాంట్లోమాత్రం పూనానుంచి టెలిగ్రాం ఇచ్చినట్లుగా వ్రాసివుంది ఇంతకీ-ఏప్రిల్ ఫూల్ అయింది నేనా-?

ఆశ్చర్యంలోనుంచి తేరుకొనకుండానే టేబిల్ మీద టీలువచ్చి నిలిచాయి. పొగలు కక్కుతూ.

## కవి సమ్మేళనం

నవ్య సాహితి సమితి ఆధ్వర్యాన ఉగాది సందర్భంగా వై.యం.సి.ఏ.లో కవిసమ్మేళనం జరుపబడింది. న్యాయమూర్తి శ్రీ ఆవుల సాంబశివరావుగారు అధ్యక్షత వహించారు

కవి సమ్మేళనంలో శ్రీయుతులు డా॥ దివాకర్ల వెంకటావధాని, డా॥ ఆరిపిరాల విశ్వం, బోయి భీమన్న, పోతుకూచి సాంబశివరావు, శశాంక, డా॥ సి నారాయణ రెడ్డి, శశిశ్రీ, గుంటూరు శేషేంద్ర శర్మ తదితరులు పాల్గొని వారివారి కవిత్వాన్ని వినిపించి సభను ఆనందింపజేశారు.

( 10వ పేజీ తరువాయి)

చెప్పేయండి. టైం అయిదు నిమిషాలే వుంది" తొందర చేశాడు సుబ్బారావు.

"నాకీ కంపార్టుమెంటులో బాగాలేదు"

"అయితే త్వరగా మారండి"

"టికట్ ఛైంజి చెయ్యండి సెకండ్ క్లాసుకి" అని టికట్ ఇచ్చి డబ్బు ఇవ్వబోయింది. అవుతే సుబ్బారావు అప్పటికే పరుగెత్తుకెళ్ళిపోయాడు. లత నవ్వుకొంది సుబ్బారావు రెండు నిమిషాల్లో పరుగెత్తుకొచ్చాడు. లత డబ్బు లివ్వబోయింది.

"అబ్బెబ్బె భలేవారే ఫర్లేదువుంచండి" అన్నాడు. లత కంపార్టుమెంటు దిగుతూ "నా సామాను" అంది.

సుబ్బారావు కూలీకోసం చూసేడు.లేరు.

"ఏదో చూపండి. నేను తీసుకొస్తాను" అన్నాడు.

లత చూపించింది.

సుబ్బారావు రెక్సిన్ బాక్సు తీసుకొస్తుండగా, అప్పర్ బెర్తు మీదున్న పడుచు కుర్రాడు హాచ్ మని తుమ్మాడు. పిప్పళ్ళ బస్తా బుగ్గలు నొక్కుకొంది. నడి వయస్కుడు బాధగా చూసేడు స్థూల కాయుడు కోపంగా వురిమేడు. రెపటలాటి పెద్ద మనిషి చిద్విలాసంగా నవ్వేడు ప్లాటు ఫారం మీద పెకాసీ గాడు ఆశ్చర్యంగా చూస్తున్నాడు

తలుపు దగ్గర నిలబడి "థాంక్స్" అంది.

సుబ్బారావు కరిగిపోయాడు. అలా కరిగి పోతూనే పిలిచేడు "లత గారూ"

"ఊ ఏమిటి?" అంది.

"మళ్ళీ ఎప్పుడొస్తారు?" అడిగేడు

"నెలాఖరుకు"

"నెలే?" నీరయిపోయాడు సుబ్బారావు

ఆ అమ్మాయి నవ్వింది. సుబ్బారావు నీళ్ళు నమిలేడు గార్డు విజిల్ వేశాడు. రైలు కూత వేసింది. పచ్చ లైటు గాలిలో వూగింది. సుబ్బారావు చెయ్యి గాలిలో వూగింది. లత నవ్వింది అందంగా లత డోర్ మూసి బెర్తు మీద వాలిపోతూగట్టిగా నిట్టూర్చింది. హౌరా ఎక్స్ప్రెస్ నిట్టూర్పులు విడుస్తూ వేగాన్ని అందుకొంటుంది.

# వలపు-పిలుపు

రచన:
యిప్పిలి నాగేశ్వరరావు

నన్ను చేరుమా ఓ చెలీ
ప్రియురాలిగా నా కౌగిలి
ఎన్నాళ్ళీ కన్నుల బాసలు
ఎన్నేళ్ళీ మౌనపు తెరలు
తెరలు తొలిగే మార్గంచూడు.
జరిగిపోయిన జాప్యం వీడు

అందమైన నీ కన్నుల చూపులు
నేర్పెను నాకు ఏవో వలపులు
పులకరించె నా తనువంతా
పలుకరించమని ఆశలతో

ముద్దులొలుకు నీ నడకల సవ్వడి
ప్రతిధ్వనించెను హృదయంలో
మధురమైన నీ గాన స్వరములో
పరవశమయ్యెను నా మనసు

ఎన్నో ఆశలు వాలోరేపి
చేరవు చెంతకు ఎందులకు
అన్నీ అడియాసలు చేసి
జీవితాన్నే ఎడారి చేయకు

యదలలో తాపందాగకున్నది
వయసున పరువంపొంగుచున్నది
నిరీక్షణలో నను పరీక్షచేయక
కటాక్షించినను చేకొనుమా
నన్ను చేరుమా ఓ చెలీ
ప్రియురాలిగా నా కౌగిలి.